విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



జ్యోతిని సన్మానిస్తున్న డీఐఈవో కిషన్

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతో ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీఐఈవో కిషన్ విద్యార్థులకు సూచించారు. కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం మేడ్చల్-మల్కాజిగిరి డీఐఈవో కిషన్ సందర్శించారు. 2024- 25 విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన జ్యోతిని సన్మానించారు. విద్యార్థులు బాగా చదివేలా కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులను డీఐఈవో అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులతో పాటు కళాశాలకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల నివారణ

- డీఎఫ్ఓ జయకృష్ణ



అగ్ని ప్రమాదాల నివారణపై ఫైర్ ఎక్విప్‌మెంట్‌తో అవగాహన కల్పిస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటే చాలా వరకు అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని డీఎఫ్ఓ జయకృష్ణ అన్నారు. కూకట్‌పల్లి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గురువారం నెక్సస్ మాల్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యోగులు, భద్రతా సిబ్బందికి వివరించారు. ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్స్ వినియోగిస్తే ప్రమాదాల తీవ్రను తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం ఫైర్‌మెన్స్ ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్‌వో శ్రీనివాస్, ఎస్ఎఫ్‌వో జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని కార్పొరేటర్ సబీహాబేగం కోరారు. ఈ మేరకు గురువారం అల్లాపూర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లో కొత్తగా అంగన్‌వాడీ కేంద్రాలు, పర్వత్‌నగర్ ప్రాథమిక పాఠశాలకు అదనపు అంతస్తుల నిర్మాణం, తెలుగుమీడియం, ఉర్దూమీడియం స్కూళ్ల ఏర్పాటు, కొత్తూరుసీతయ్యనగర్‌లో తెలుగు మీడియం స్కూల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు ఆమె విజ్ఞప్తి చేశారు. పర్వత్‌నగర్‌లోని ఇళ్లకు జీవో 59 ప్రకారం ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరినట్టు కార్పొరేటర్ తెలిపారు.

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ మూడోఫేజ్ రమ్యాగ్రౌండ్‌లో నందమూరి తారకరామారావు స్కూల్, ఐదోఫేజ్‌లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టర్ మనుచౌదరికి గురువారం వినతిపత్రం అందజేశారు.

కూకట్‌పల్లి: మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు నిర్మించాలని కోరుతూ కలెక్టర్ మనుచౌదరికి మూసాపేట మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ గురువారం వినతి పత్రం అందజేశారు.



వేంకటేశ్వరస్వామికి తిరుప్పావడ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్న పూజారులు

కొనసాగుతున్న వెంకన్న బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి 32వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం తిరుప్పావడ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



పార్టీ నాయకులతో కలిసి కేకుకట్ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో గురువారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ ఆంజనేయనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోక్‌సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ కేకుకట్ చేశారు. అనంతరం జనతానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు జిట్టా సునీల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రమేశ్ నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పువ్వాల శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో శివానంద రిహాబిలిటేషన్ సెంటర్‌లో వృద్ధులకు ఆ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు బట్టలు పంపిణీ చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో జిమ్ కోచ్ ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో జిమ్ కోచ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మూసాపేట మారుతీనగర్‌లో గురువారం జరిగింది. కూకట్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. మారుతీనగర్‌లో నివాసముంటున్న తూము నరేందర్ (40) జిమ్‌లో కోచ్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఇటీవల సరిగ్గా విధులకు హాజరు కాకపోవడం లేదు. భార్యాభర్తల మధ్య గొడవలు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన తూము నరేందర్ గురువారం మధ్యాహ్నం ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరేసుకున్నాడు. గమనించిన తండ్రి, భార్య అతడ్ని వెంటనే కిందికి దించి కూకట్‌పల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు వెల్లడించారు. మృతుడి తండ్రి తూము నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రండి సార్.. రండి మేడం..!



కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): స్కూళ్లు తెరిచి వారం రోజులు గడుస్తున్నా అడ్మిషన్స్ కోసం టీచర్స్ ఇంకా పడరాని పాట్లు పడుతూనే ఉన్నారు. 'రండి సార్..రండి మేడం' అంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ల మీద ఫోన్లు చేస్తున్నారు. 'మా స్కూల్‌ను విజిట్ చేయండి.. ఆ తర్వాత ఫీజుల గురించి మాట్లాడిస్తాం. మీది స్టేట్ సిలబస్ అయినా పర్వాలేదు.. సీబీఎస్ఈలో జాయిన్ చేసుకుంటాం' అంటూ టీచర్స్ భరోసా ఇస్తున్నారు. ఫీజుల గురించి ఆలోచిస్తున్నారా మీకు డిస్కౌంట్ ఇప్పించే బాధ్యత నాది అంటూ తల్లిదండ్రులకు ఫోన్‌లోనే అభయ మిస్తున్నారు.

స్కూల్స్‌లో అడ్మిషన్స్ చేయించే బాధ్యత టీచర్స్‌పై పెట్టడంతో ఇచ్చిన టార్గెట్ పూర్తి చేసి యాజమాన్యం నుంచి ప్రశంసలు పొందేందుకు నానా తంటాలు పడుతున్నారు.

పిల్లలను బాగా చదివించేందుకు తల్లిదండ్రులు ఎంత ఖర్చు అయినా భరించడానికి సిద్ధమవుతున్నారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, మూసాపేట్ ప్రాంతాల్లో ప్రైవేట్ స్కూళ్లు ప్రతి ఏటా పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో మొదటి ఏడాది ప్రవేశాలు భర్తీ కావడం అంత ఈజీ కాదు. దీంతో ఇప్పుడు చేరితే ట్రాన్స్‌పోర్టులో 50శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ఒక స్కూల్ నిర్వాహకులు చెబుతుండగా.. బుక్స్, యూనిఫాం ఫ్రీగా ఇస్తాం అని మరో స్కూల్ ఆఫర్ చేస్తోంది. ఇలా ఒకటా.. రెండా పదుల సంఖ్యలో స్కూల్స్ పోటీ పడి మరీ ఆఫర్స్ ప్రకటించడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కడ జాయిన్ చేయాలో అర్థం కాక అయోమయానికి గురవుతున్నారు.

కేపీహెచ్‌బీ ప్రాంతం నుంచి మాదాపూర్, చిలుకూరు, పటాన్‌చెరు, ప్రగతినగర్, నిజాంపేట్, బాచుపల్లి, గాజుల రామారం ప్రాంతాలకు వందల సంఖ్యలో స్కూల్స్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు స్టేట్ సిలబస్‌లో ఉన్న పిల్లలను సీబీఎస్ఈకి చేర్పించడానికి ఎటువంటి అభ్యంత రాలు లేవని చెప్పడంతో చాలా మంది ఆ దిశగా ఆలోచన చేస్తున్నారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ -2020 అనుసరించి గతేడాది (2024) నవంబర్ నుంచి ఈ ఏడాది (2025) మార్చి వరకు అపార్ ఐడీలు క్రియేట్ చేశారు. దీంతో వయస్సు సరిపోకపోయినా ఇబ్బందేమి లేదని సీబీఎస్ఈలో పేరుగాంచిన స్కూళ్ల నిర్వాహకులు చెబుతున్నారు. దీంతో ఒత్తిడి లేని విద్య ఎక్కడ ఉంటే అక్కడ జాయిన్ చేసే దిశగా పేరెంట్స్ ఆలో

ఒత్తిడి లేని చోట ఓకే..

చిస్తున్నారని నిజాంపేట్ రోడ్డులోని ఓ స్కూల్ టీచర్ తెలిపారు. పేరు గాంచిన ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో కూడా అడ్మిషన్ల లొల్లి ఇంకా కొనసాగుతూనే ఉంది. మార్పు చేర్పులతో ఎంత మంది ఉంటారో చెప్పలేమని కేపీహెచ్‌బీలోని ఓ ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెబుతున్నారు. దీంతో బుక్స్, యూనిఫాం కొనుగోలు చేయాలని ఇప్పటికే ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు టార్గెట్ విధించి టీచర్స్ చేత ఫోన్లు చేయిస్తున్నారు. స్టేట్ సిలబస్ నుంచి సీబీఎస్ఈకి మారేటప్పుడు నిబంధనల మేరకు సరిపడా వయస్సు లేకపోతే పేరెంట్స్ నుంచి ఎన్‌ఓసీ (నో అబ్జక్షన్ సర్టిఫికెట్) తీసుకొని జాయిన్ చేయించుకుంటున్నారు. దీంతో పేరెంట్స్ స్కూల్ మారేటప్పుడు డోంట్ వర్రీ అని చెబుతున్నారు. టీసీ (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్)ఇచ్చేందుకు కూడా ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ఇస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. కొత్తగా స్కూల్లో చేర్పించేటప్పుడు గతంలో డొనేషన్లు ఎక్కువగా ఉండేవి. జూన్ 12 తర్వాత జాయిన్ చేసే పేరెంట్స్‌కు ఆర్థిక భారం తగ్గిందని చెప్పవచ్చు. దీంతో అడ్మిషన్స్ కోసం ట్రాన్స్‌పోర్టు ఉన్న పాఠశాలలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఫ్రాంచైజీ స్కూళ్ల తీరు ఇంతేనా?

ఢిల్లీ, ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ప్లే స్కూల్స్, ప్రీ ప్రైమరీ, ప్రైమరీ స్కూల్స్ (ఫ్రాంచైజీ స్కూళ్ల)లో కూడా అడ్మిషన్ల కోసం పీఆర్‌ఓ (పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్)పైనే ఆధారపడుతున్నారు. మీరు మీ పిల్లలతో పాటు మరో ఇద్దర్ని జాయిన్ చేస్తే మీ పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తామని ఆఫర్ చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాలల్లో అయితే మీరు ఇప్పుడు జాయిన్ చేస్తే ఫ్రాంచైజీ ఫీజు చెల్లిస్తే చాలు.. ఆ తర్వాత మీ పిల్లలకు మూడు వాయిదాలో ఎంత చెల్లించగలరో మీరే ఆలోచించి చెప్పండి. మీ చిన్నారుల భవిష్యత్తుకు గ్యారెంటీ మాది.. మంచిగా ఉంటేనే వచ్చే ఏడాది కొనసాగించండి లేదంటే మీ ఇష్టం అని ప్రిన్సిపల్స్ చెప్పడంతో చాలా మంది ఓకే అని జాయిన్ చేస్తున్నారు. ఇక ఇంటికి దగ్గరలో, డే కేర్ ఉన్న స్కూల్స్‌లో ఫీజులు కాస్త ఎక్కువైనా అక్కడే చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు.



నల్లచెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు



కలెక్టర్ మనుచౌదరికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ప్రజలకు ఏ లోటూ రాకుండా చూస్తా
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి తన పురిటి గడ్డ అని.. ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ధ్యేయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నల్లచెరువు సుందరీకరణ పనులను కార్పొరేటర్ జూపల్లి కృష్ణారావు, హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. సుందరీకరణ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. 6 మీటర్లతో చుట్టూ బండ్, దానిపైన వాకింగ్ ట్రాక్, దేవినగర్ వైపు ఉన్న ఫినిషింగ్ తీసివేసి వాకింగ్ ట్రాక్ పెద్దగా చేయడంతో పాటు మళ్లీ ఫినిషింగ్ పనులను చేపట్టినట్టు హైడ్రా అధికారులు తెలిపారు. మురుగునీరు పైప్‌లైన్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మురుగునీటి పైప్‌లైన్ కూడా చెరువు బఫర్‌జోన్‌లోకే వచ్చే విధంగా చూస్తామని జలమండలి అధికారులు తెలిపారు. స్థానికులకు ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన కూకట్‌పల్లి డివిజన్ ప్రజలు..

కూకట్‌పల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై పలు కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కృష్ణారావుకు వినతిపత్రాలు అందజేశారు. చాల కాలనీల్లో మ్యాన్‌హోళ్లు పొంగి పొర్లుతున్నాయని, పారిశుధ్యం బాగాలేదని, అసంపూర్తిగా ఉన్న రోడ్లు పూర్తిచేయాలని వినతులు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో మాట్లాడారు. కూకట్‌పల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి.

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలు, ఆస్పత్రులు, ఇళ్ల క్రమబద్ధీకరణ వంటి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరికి గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతిపత్రం అందజేశారు. జీవో 58, 59కింద దరఖాస్తు చేసుకున్న ఇళ్లను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. కేపీహెచ్‌పీలో ప్రభుత్వ పాఠశాల, 100 పడకల ఆస్పత్రి కోసం స్థలం కేటాయించినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. స్పందించిన కలెక్టర్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహాయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, సబీహాగౌసొద్దిన్, శిరిషాబాబురావు, మందాడి సత్యనారాయణ, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



ఆల్విన్‌కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



నూతన అసోసియేషన్ ప్రతినిధులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లో రూ.4.50కోట్ల అభివృద్ధి పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమస్యల రహిత నియోజకవర్గంగా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. సీసీ రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతికాలనీలో పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు.

ఎమ్మెల్యేను కలిసిన కాలనీ అసోసియేషన్, జలమండలి మేనేజర్లు

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని గురువారం వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో హఫీజ్‌పేట డివిజన్‌లోని శారదానగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ నూతన అసోసియేషన్ సభ్యులు, జలమండలి అధికారులు వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అట్లూరి త్రినాద్, ఉపాధ్యక్షుడు రమేశ్, జనరల్ సెక్రటరీ రంగారావు, జాయింట్ సెక్రటరీ శ్రీదేవి, ట్రెజరర్ వీరయ్య వల్లభనేని, జలమండలి మాదాపూర్ జీఎం కృష్ణ, హఫీజ్‌పేట జీఎం శ్రీనివాస్‌రెడ్డి, కూకట్‌పల్లి జీఎం హరికృష్ణ, డీజీఎం శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీపీఐ

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్

హైదర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): పేదల పక్షాన పోరాటం చేయడంలో సీపీఐ ఎప్పుడూ ముందుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతంలో బండి రమేశ్ గురువారం పాదయాత్ర చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన రమేశ్‌ను సీపీఐ నాయకులు గురువారం పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి సన్మానించారు. అనంతరం ఆగస్టు 19 నుంచి 22 వరకు జరిగే సీపీఐ మహాసభల కరపత్రాలను రమేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి కృష్ణ, నాయకులు మనోచారి, కృష్ణచారి, దావీద్, రాజుగౌడ్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



రమేశ్‌ను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంజనేయనగర్, జనతానగర్, మూసాపేట్, ఇంద్రానగర్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, హబీబ్‌నగర్, పవర్‌నగర్, ప్రగతినగర్, మూసాపేట్ వార్డు ఆఫీస్, టి.అంజయ్యనగర్, శివశక్తినగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు

అల్లాపూర్: అల్లాపూర్ డివిజన్‌లో శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉండనుందని ఏఈ రాకేష్‌గౌడ్ పేర్కొన్నారు. 11 కేవీ అల్లాపూర్ ఫీడర్ ఎమనేటింగ్ ఫ్రం అయ్యప్ప సొసైటీ సబ్ స్టేషన్ పరిధిలోని గాయత్రినగర్, జ్యోతినగర్, లక్ష్మీనగర్, చంద్రాగార్డెన్స్, శివబస్తీ ప్రాంతాల్లో ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారి తెలిపారు. మరో ఫీడరు 11 కేవీ పర్వత్‌నగర్ ఫీడర్ ఎమనేటింగ్ ఫ్రం అయ్యప్ప సొసైటీ సబ్ స్టేషన్ పరిధిలోని వివేకానందనగర్, పర్వత్‌నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ రాకేశ్ తెలిపారు.

ఆధ్యాత్మిక టూర్ ప్యాకేజీ

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కూకట్‌పల్లి డిపో నుంచి ఆధ్యాత్మిక కేంద్రాలకు ఒకరోజూ టూర్ ప్యాకేజీ ప్రారంభిస్తున్నట్లు డీఎం హరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ముచ్చింతల్ సమతామూర్తి, కొత్తూరు పద్మనాభస్వామి, అమ్మపల్లి సీతారామస్వామి, శంషాబాద్ వెండికొండ సిద్ధిలింగేశ్వర స్వామి ఆలయాలను ఒకేరోజు దర్శించుని రాత్రికి తిరిగివచ్చేలా టూర్ ఏర్పాటు చేసినట్లు డీఎం పేర్కొన్నారు. కూకట్‌పల్లి డిపోలో ఉదయం 8 గంటలకు, కేపీహెచ్‌బీలో 8.10 గంటలకు బయలుదేరి సాయంత్రం 7.10 గంటలకు కేపీహెచ్‌బీ, 7.20 గంటలకు డిపోకు బస్సులు చేరుకుంటాయని తెలిపారు. పెద్దలకు రూ.500, పిల్లలకు రూ.300 టికెట్ ధరలు ఉంటాయని చెప్పారు. ఈ నెల 27 నుంచి ఆధ్యాత్మిక టూర్ ప్రారంభమవుతుందన్నారు. మరిన్ని వివరాలకు 6301400074, 9177155057లో సంప్రదించవచ్చన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 23, బెండకాయ 40, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 23, కాకరకాయ 42, బీరకాయ 38, క్యాబేజీ 17, బీన్స్ 65, క్యారెట్ 40, గోబిపువ్వు 28, దొండకాయ 18, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 25, క్యాప్సికం 60, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఫోన్ విక్రయిస్తానంటూ వచ్చి..

అర్ధరాత్రి యువకుడిపై కత్తితో దాడి

హైదర్‌నగర్,జూన్19(ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ విక్రయిస్తానంటూ వచ్చిన వ్యక్తిని ఈ ఫోన్ ఎక్కడిది అని ప్రశ్నించి యువకుడిపై కత్తితో దాడి చేశాడు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా గంతనూరుకు చెందిన దారమోని నారాయణ నగరానికి వచ్చి గోకుల్ ప్లాట్స్‌లో తన సోదరి వద్ద ఉంటూ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి నిజాంపేట రోడ్ సిగ్నల్ వద్ద ఉన్న మెహఫిల్ హోటల్ వద్దకు వెళ్లాడు. నారాయణ వద్దకు ఓ వ్యక్తి వచ్చి సెల్‌ఫోన్ అమ్ముతానని చెప్పాడు. ఫోన్ ఎక్కడి నుంచి తెచ్చావ్, నీ వయస్సెంత అని నారాయణ ప్రశ్నించగా, కత్తి చూపించి అతను వెళ్లిపోయాడు. హోటల్‌లో భోజ నం తీసుకున్న నారాయణ దాన్ని తినేందుకు ఫుట్‌పాత్ వద్దకు వెళ్లాడు. వెనుక నుంచి వచ్చిన ఆ వ్యక్తి ఒక్కసారిగా కత్తితో నారాయణపై దాడి చేసి పారిపోయాడు. దాడిలో నారాయణ తల, భుజానికి గాయ్యాలయ్యాయి. తీవ్రగాయాలైన అతను గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దాడికి పాల్పడిన వ్యక్తి జబ్బార్ అని గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన కాలనీల ప్రతినిధులు

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. నియోజకవర్గంలోని పలు కాలనీల ప్రజలు, సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు గురువారం ఆయనను శంభీపూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కలిసి తమ కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంబంధిత విభాగం అధికారులతో మాట్లాడి మీ కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు.



హోటల్ నిర్వాహకులకు ప్లాస్టిక్ సంచుల నిషేధంపై అవగాహన కల్పిస్తున్న టీమ్ సభ్యులు

ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగులను వినియోగించాలి

దుండిగల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు కోసం మున్సిపల్ అధికారులు స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కిరాణా షాపులు, హోటళ్లు, చికెన్, మటన్ దుకాణాలపై ఈ టీమ్ సభ్యులు గురువారం సోదాలు చేసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్న వారికి ఫైన్ వేశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బదులు జూట్, వస్త్రాలతో తయారు చేసిన సంచులను వినియోగించాలని టీమ్ సభ్యులు దుకాణదారులకు సూచించారు. సోదాల్లో శానిటరీ ఇన్ స్పెక్టర్లు ఆంజనేయులు, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాధ్విక్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఎల్ఓసీనిఅందజేస్తున్న నర్సారెడ్డి భూపతిరెడ్డి

పేదలకు సీఎంఆర్ఎఫ్ సంజీవిని

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి

దుండిగల్, జూన్ 19(ఆంధ్రజ్యోతి):అనారోగ్యంతో బాధ పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక సంజీవని లాంటిదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి అన్నారు. బౌరంపేట నివాసి వెంకట్ రామ్, శివప్రసాద్‌రెడ్డిల వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్ఓసీలను గురువారం బౌరంపేటలోని తన కార్యాలయంలో లబ్ధిదారులకు భూపతి రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదిరిరెడ్డి, మహేష్, సురేష్, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



వెంకటేశ్

జీడిమెట్ల, జూన్ 19(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి ఆచూకీ లేకుండాపోయిన ఘటన జగద్గిరిగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరి గింది. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా సక్కిరెడ్డిపల్లికు చెందిన వడ్డె వెంకటేశ్ (48), పద్మ దంపతులు ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చి కూకట్‌పల్లి ఎల్లమ్మబండలోని గణేష్‌నగర్‌లో ఉంటున్నారు. ఈనెల 4వ తేదీ ఉదయం భార్య పద్మ కూలీ పనులకు వెళ్లగా, ఆ తర్వాత వెంకటేశ్ ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. పని పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన భార్య పద్మకు భర్త ఇంట్లో కనిపించకపోవడంతో అతడికి ఫోన్ చేయగా, స్విచ్చాఫ్ వచ్చింది. చుట్టుపక్కల వెతికినా భర్త ఆచూకీ తెలియ రాలేదు. స్వగ్రామానికి వెళ్లి ఉంటాడనే ఉద్దేశంతో అక్కడ వారికి ఫోన్ చేసి అడగ్గా రాలేదని చెప్పారు. దీంతో తన భర్త కనిపించడం లేదంటూ వెంకటేశ్ భార్య పద్మ గురువారం జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

గాజులరామారం, జూన్ 19(ఆంధ్రజ్యోతి): అక్క దగ్గరికని బయలు దేరిన తమ్ముడు మార్గం మధ్యలో లారీ ఢీకొని మృతి చెందాడు. ఈ విషాద ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. నర్సాపూర్ తరియా తండాకు చెందిన లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో కలిసి నాలుగేళ్ల క్రితం నగరానికి వలస వచ్చాడు. చర్చి గాగిల్లాపూర్‌లో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా, ఇతని కుమారుడు సాయికుమార్ (22) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. గాజులరామారంలో ఉంటున్న తన అక్క వద్దకు సాయికుమార్ బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై చర్చి గాగిల్లాపూర్ నుంచి బయలుదేరాడు. సూరారం సాయిబాబా చౌరస్తాకు రాగానే వెనుక నుంచి అతి వేగంగా వస్తున్న లారీ సాయికుమార్‌ను బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు సూరారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ద్యాప్తు చేపడుతున్నారు.

ప్రమాదకరంగా ఉన్న చెట్టు తీగలను తొలగించాలి



విద్యుత్ స్తంభానికి, వైర్లకు అల్లుకుపోయిన చెట్టు తీగలు

పేట్‌బషీరాబాద్, జూన్ 19 (ఆంధ్ర జ్యోతి) : విద్యుత్ స్తంభానికి చెట్టు తీగలు అల్లుకోవడంతో ప్రమాదకరంగా మారింది. జీడిమెట్ల డివిజన్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం సమీపంలోని హైటెన్షన్ విద్యుత్ లైన్ స్తంభానికి చెట్టు తీగలు అల్లుకుపోవడంతో గాలి వచ్చినప్పుడు మంటలు వస్తున్నాయని ఆ ప్రాంత వాసులు చెప్తున్నా రు. తరచూ చెట్ల కొమ్మలను తొలగిస్తున్న విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ఇలా ప్రమాదకరంగా విద్యుత్ స్తంభానికి అల్లుకున్న చెట్టు తీగలు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా విద్యుత్ వైర్లకు అల్లుకుపోయిన చెట్టు తీగలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

గుంతలమయంగా ప్రధాన రహదారులు

రాకపోకలకు జనం అవస్థలు ● పట్టించుకోని జీహెచ్ఎంసీ అధికారులు



ఇందిరాగాంధీ బొమ్మ సమీపంలో రోడ్డుపై గుంతలు



లాస్ట్‌బస్టాప్ సమీపంలో గుంతలు

జీడిమెట్ల, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట డివిజన్‌లోని ప్రధాన రహదారులు గుంతలమయంగా మారాయి. ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక కార్పొరేటర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడంతోనే తమకు ఈ దుస్థితి దాపురించిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగద్గిరిగుట్ట లాస్ట్‌బస్టాప్, ఇందిరా గాంధీ బొమ్మ ప్రాంతాల్లో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ ప్రాంతంలో పర్యటిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది కంటికి ఈ రోడ్డు సమస్య కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులంటున్నారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు జగద్గిరిగుట్ట డివిజన్‌లోని రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపుతాం

- ట్రాఫిక్ సీఐ ప్రశాంత్

దుండిగల్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లో రోజు రోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానిక బీజేపీ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో పలుమార్లు ట్రాఫిక్ పోలీసులకు విజ్ఞప్తి చేయడంతో పాటు ఆందోళన కూడా నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ ప్రగతినగర్ ప్రాంతంలో పర్యటించి, ట్రాఫిక్ సమస్యను గుర్తించారు. ఈ సమస్యను పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అతిత్వరలోనే అవసరమైన చోట సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా రేపటి నుంచి ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఎలీప్ జంక్షన్, మూడు కోతులు జంక్షన్, కాకతీయ హిల్స్, ఇన్‌కాయస్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ పోలీసులను నియమిస్తామని వారికి హామీ ఇచ్చారు.

బీజేపీ సంకల్ప సభను జయప్రదం చేయండి

- మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మల్లారెడ్డి తదితరులు

దుండిగల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సిక్ విలేజ్‌లోని ఇంటీరియల్ గార్డెన్‌లో ఈనెల 22న ఉదయం 10 గంటలకు బీజేపీ సంకల్ప సభను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి బీజేపీ నాయకులతో కలిసి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడు తూ, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఈనెల 22న వికసిత్ భారత్ సంకల్ప సభ, ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విఘ్నేశ్వర్, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్యామ్‌రావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దోనె మల్లారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి భానుగౌడ్, బీజేపీ నాయకులు మల్లేష్ యాదవ్, నర్సింహాచారి పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి జిల్లా కాంగ్రెస్ నాయకులు

కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

దుండిగల్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మను చౌదరిని గురువారం మేడ్చల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, మేడ్చల్ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేస్తున్న కుమ్మరి సంఘం సభ్యులు

'రైలు రోకో'కు కుమ్మరి సంఘం మద్దతు

జీడిమెట్ల, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కుమ్మర సంఘం సభ్యులు తెలంగాణ జాగృతి యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గురువారం కలిశారు. రాష్ట్ర కుమ్మరి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్ ఆదేశాల మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలికొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో వారు కవితను కలిశారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వచ్చేనెల 17న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, బిల్లు ఆమోదం కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే రైలు రోకో కార్యక్రమానికి వారు మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో కొదురుపాక పరశురామ్, వెలుగొండ ప్రవీణ్‌కుమార్, కుమ్మరి రామకోటి, కుమ్మరి నరేష్, కుమ్మరి సతీష్ తదితరులు ఉన్నారు.

యుద్ధం ఆపి శాంతిని నెలకొల్పాలి

- వామపక్షాల డిమాండ్



యుద్ధాన్ని ఆపాలని నిరసన ర్యాలీ చేస్తున్న వామపక్ష నాయకులు

షాపూర్‌నగర్, జూన్ 18(ఆంధ్రజ్యోతి): పాలస్తీనా, ఇరాన్‌లపై ఇజ్రాయెల్ దాని మిత్రదేశం అమెరికా దురాక్రమణను వ్యతిరేకిస్తూ సీపీఐ, సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ చేపట్టారు. షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి సాగర్‌హోటల్ వరకు సాగిన ర్యాలీలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి పి. సత్యం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సామ్రాజ్యవాద దేశాలైన ఇజ్రాయెల్ దాని మిత్రదేశం అమెరికా రెండు కలసి పాలస్తీనా, ఇరాన్ దేశాలపై ఏకపక్ష యుద్ధం చేస్తూ సామాన్య ప్రజలను చంపడం దారుణమన్నారు. తక్షణం యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, సీపీఐ మండల కార్యదర్శి కె. స్వామి, నరసింహారెడ్డి, రమేష్, బి. కనకయ్య, రాజశేఖర్, బి. లింగస్వామి, సత్యం, ఆర్. స్వాతి, దేవదానం, కరుణాకర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

షాపూర్‌నగర్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ ప్రాథమిక వైద్య కేంద్రంలో నిర్వహించిన ఉచిత టీబీ, హెచ్ఐవీ, సుగర్, క్యాన్సర్, బీపీ స్క్రీనింగ్ పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆసుపత్రి ఇన్‌చార్జి డాక్టర్ నవనీత తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఉదయం 10 గంటల నుంచి ఆసుపత్రికి వచ్చి సంబంధిత టెస్టులు చేయించుకున్నారన్నారు. సుమారు 150 మందికి ఈటెస్టులు నిర్వహించామన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులు అందించామన్నారు. అర్హులైన పేదలు, వ్యాధులు ఉన్నవారు ఇటువంటి ఉచిత స్క్రీనింగ్ టెస్టులను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



విర్కో వెనుక భాగంలోని నాలాలో పేరుకుపోయిన చెత్తాచెదారం



భారీఎత్తున పేరుకుపోయిన మురికి

పూడికతీతకు నోచుకోని నాలాలు

దుర్వాసనతో జనం అవస్థలు

జీడిమెట్ల, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ, ఎస్పీ కో ఆపరేటివ్ సొసైటీలలో నాలాలు చెత్తతో నిండిపోయాయి. నాలాల నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలానికి ముందే నాలాల్లో చెత్త తొలగించి నీరు సాఫీగా ముందుకు వెళ్లేలా చూడాల్సిన అధికారుల్లో వానా కాలం వచ్చినా ఎలాంటి చలనం కనిపించడం లేదు. అధికారుల నిర్లక్ష్య ధోరణిపై స్థానిక పారిశ్రామికవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 15 ఏళ్లుగా టీజీఐఐసీ కార్యాలయాన్ని గుత్తాగా తీసుకుని తన పెత్తనం సాగిస్తున్న ఓ కాంట్రాక్టర్ గతంలో కూడా తూత మంత్రంగా నాలాలో పూడిక తీసి బిల్లుల రూపంలో లక్షల రూపాయలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై నాలాక పూడితీత పనులు చేపట్టాలని పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ 11 కేవీ ఫీడర్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఈఎస్ఆర్ కృష్ణ తెలిపారు. విద్యుత్ తీగలకు తాకుతున్న చెట్లకొమ్మలను కటింగ్ చేసేందుకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాజీవ్‌గాంధీనగర్, శివాలయనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తామని ఏఈ చెప్పారు.



అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల నివారణ

- డీఎఫ్ఓ జయకృష్ణ

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటే చాలా వరకు అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని డీఎఫ్ఓ జయకృష్ణ అన్నారు. కూకట్‌పల్లి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గురువారం నెక్సస్ మాల్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యోగులు, భద్రతా సిబ్బందికి వివరించారు. ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్స్ వినియోగిస్తే ప్రమాదాల తీవ్రను తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం ఫైర్‌మెన్స్ ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్‌వో శ్రీనివాస్, ఎస్ఎఫ్ఓ జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



లారీ ఇంజిన్ ఫెయిల్.. ట్రాఫిక్ జామ్

జాతీయ రహదారి నం.44పై గురువారం మధ్యాహ్నం ఇంజిన్‌లో లోపం ఏర్పడటంతో లారీ ఒక్కసారిగా ఆగిపోయింది. ఎంతగా ప్రయత్నించిన ఇంజిన్ స్టార్ట్ కాలేదు. లారీ రోడ్డుపై నిలిచిపోవడంతో కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామైంది. పేట్‌బషీరాబాద్ పోలీసులు నిలిచిపోయిన లారీని రోడ్డుపై నుంచి పక్కకు జరిపించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

- పేట్‌బషీరాబాద్, జూన్ 19(ఆంధ్రజ్యోతి)



మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేస్తున్న సిబ్బంది

హోటల్ నిర్వాహకుల నిర్వాకంతో నిత్యం మురుగు ప్రవాహం

పేట్‌బషీరాబాద్, జూన్ 19(ఆంధ్రజ్యోతి) : హోటల్ నిర్వాహకుల నిర్వాకంతో నిత్యం మురుగు పొంగి దుర్వాసన వెదజల్లుతోంది. జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్ కమాన్ సమీపంలోని మ్యాన్‌హోల్ నుంచి నిత్యం మురుగు నీరు పొంగిపొర్లుతోంది. అధికారులు ఎంత శుభ్రం చేసినా పరిస్థితి మళ్లీ మొదటికే వస్తోంది. స్థానిక శుభం హోటల్‌లో నుంచి మ్యాన్‌హోల్‌లోకి వస్తున్న వ్యర్థాలు, ఆయిల్ కారణంగా మురుగు నీరు మ్యాన్‌హోల్ నుంచి పొంగి రహదారిపైకి చేరుతోంది. దీంతో ఆ మార్గంలో వెళ్లే పాదచారులు, ఆలయానికి వెళ్లే భక్తులు, పార్కుకు వచ్చే వాకర్స్ ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. మురుగునీటిలో ఆయిల్ కలిసి ఉండటంతో రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారు. పడిపోతున్నారు. దీంతో గాయాలపాలు అవుతున్నామని, అధికారులు హోటల్‌పై చర్యలు తీసుకోక పోవడంతోనే డ్రైనేజీ పొంగి చెరువులా తలపిస్తుందని వారి తీరుపై ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పాదచారులు, భక్తులు కోరుతున్నారు.



ట్రాఫిక్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

పేట్‌బషీరాబాద్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ రూల్స్‌ను చిన్నప్పటి నుంచే పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరాంజల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రమేశ్‌ను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

పేదలకు అండగా సీపీఐ

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్

హైదర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): పేదల పక్షాన పోరాటం చేయడంలో సీపీఐ ఎప్పుడూ ముందుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతంలో బండి రమేశ్ గురువారం పాదయాత్ర చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన రమేశ్‌ను సీపీఐ నాయకులు గురువారం పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి సన్మానించారు. అనంతరం ఆగస్టు 19 నుంచి 22 వరకు జరిగే సీపీఐ మహాసభల కరపత్రాలను రమేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి కృష్ణ, నాయకులు మనోచారి, కృష్ణచారి, దావీద్, రాజుగౌడ్, ఉమాదేవి పాల్గొన్నారు.

ఎఫ్‌డీఐలో కోర్సులకు 28 వరకు కౌన్సెలింగ్

రాయదుర్గం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఫుట్‌వేర్ డిజైనింగ్, డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్(ఎఫ్‌డీఐ)లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఈ నెల 28 వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం జూలై 4న సీట్ల కేటాయింపు, 15లోపు సెమిస్టర్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. జూలై 21 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని వారు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



జ్యోతిని సన్మానిస్తున్న డీఐఈవో కిషన్

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతో ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీఐఈవో కిషన్ విద్యార్థులకు సూచించారు. కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం మేడ్చల్-మల్కాజిగిరి డీఐఈవో కిషన్ సందర్శించారు. 2024- 25 విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన జ్యోతిని సన్మానించారు. విద్యార్థులు బాగా చదివేలా కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులను డీఐఈవో అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులతో పాటు కళాశాలకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల నివారణ

● డీఎఫ్‌ఓ జయకృష్ణ



అగ్ని ప్రమాదాల నివారణపై ఫైర్ ఎక్విప్‌మెంట్‌తో అవగాహన కల్పిస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటే చాలా వరకు అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని డీఎఫ్ఓ జయకృష్ణ అన్నారు. కూకట్‌పల్లి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గురువారం నెక్సస్ మాల్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యోగులు, భద్రతా సిబ్బందికి వివరించారు. ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్స్ వినియోగిస్తే ప్రమాదాల తీవ్రను తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం ఫైర్‌మెన్స్ ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్‌వో శ్రీనివాస్, ఎస్ఎఫ్‌వో జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



వేంకటేశ్వరస్వామికి తిరుప్పావడ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్న పూజారులు

కొనసాగుతున్న వెంకన్న బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి 32వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం తిరుప్పావడ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని కార్పొరేటర్ సబీహాబేగం కోరారు. ఈ మేరకు గురువారం అల్లాపూర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లో కొత్తగా అంగన్‌వాడీ కేంద్రాలు, పర్వత్‌నగర్ ప్రాథమిక పాఠశాలకు అదనపు అంతస్తుల నిర్మాణం, తెలుగుమీడియం, ఉర్దూమీడియం స్కూళ్ల ఏర్పాటు, కొత్తూరుసీతయ్యనగర్‌లో తెలుగు మీడియం స్కూల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు ఆమె విజ్ఞప్తి చేశారు. పర్వత్‌నగర్‌లోని ఇళ్లకు జీవో 59 ప్రకారం ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు కార్పొరేటర్ తెలిపారు.

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ మూడోఫేజ్ రమ్యాగ్రౌండ్‌లో నందమూరి తారకరామారావు స్కూల్, ఐదోఫేజ్‌లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరికి గురువారం వినతిపత్రం అందజేశారు.

కూకట్‌పల్లి: మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు నిర్మించాలని కోరుతూ కలెక్టర్ మనుచౌదరికి మూసాపేట మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ గురువారం వినతి పత్రం అందజేశారు.

ఆర్టీసీ బస్సుల్లేవ్.. ప్రైవేట్ వాహనాలే దిక్కు

● అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన ప్రారంభం కాని ఆర్టీసీ బస్సులు

● ఇబ్బందులు పడుతున్న శేరిలింగంపల్లి ప్రజలు

చందానగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పది కాలనీలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. దీంతో ఆ కాలనీ వాసులకు ప్రైవేట్ వాహనాలే దిక్కుగా మారాయి. లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు నిల్వ ఉండడంతో రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో బస్సుల రాకపోకలు నిలిపివేశారు. ప్రస్తుతం అండర్ బ్రిడ్జి పూర్తయిన ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును పునరుద్ధరించలేదు. ఆర్టీసీ అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పది కాలనీలకు బస్సు రావట్లే..

లింగంపల్లి బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి తారానగర్ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి మీదుగా గుల్‌మొహర్ చౌరస్తా వరకు గల 10 కాలనీల ప్రజలకు ఆర్టీసీ బస్సు దూరమైంది. పాపిరెడ్డికాలనీ, రాజీవ్‌గృహకల్ప, సందయ్యనగర్, సురభి కాలనీ, చందానగర్ డివిజన్‌లోని ఇందిరా నగర్, శాంతినగర్, తారానగర్, తారానగర్ వికర్ సెక్షన్‌కాలనీ, సిటీజన్‌కాలనీ, గోపినగర్, శివాజీనగర్ కాలనీలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారంతా నిత్యం ఉద్యోగం కోసం గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్, మాదాపూర్, హైటెక్‌సిటీ, ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో వారంతా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఆటోల్లో గుల్‌మోహర్ చౌరస్తా వరకు వచ్చి బస్సు ఎక్కుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.



బస్సు సౌకర్యం కల్పించాలి

గతంలో లింగంపల్లి అండర్ బ్రిడ్జ్ నుంచి బస్సుల రాకపోకలు సాగేవి. అండర్ బ్రిడ్జిలో వరద నీరు నిల్వ ఉందన్న కారణంతో బస్సులను నిలిపివేశారు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బస్సులను తిరిగి ప్రారంభిస్తారని అనుకున్నాం. ఇంకా బస్సు సర్వీసును పునరుద్ధరించలేదు. వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలి.

- రామస్వామియాదవ్, స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి

బస్సుల పునరుద్ధరణకు చర్యలు

లింగంపల్లి వద్ద అండర్ బ్రిడ్జి పూర్తయిన విషయం తమ దృష్టికి రాలేదు. అండర్ బ్రిడ్జి నుంచి బస్సుల రాకపోకలు సాగేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి బస్సులు నడిచేలా చర్యలు తీసుకుంటాం.

- మురళీధర్‌రెడ్డి, హెచ్‌సీయూ డిపో మేనేజర్

బస్సుల కోసం ఎదురు చూపులు

లింగంపల్లి అండర్ బ్రిడ్జి పనులు పూర్తయినా అధికారులు బస్సు సర్వీసును పునరుద్ధరించలేదు. రోజూ బస్సు వస్తుందేమోనని ఆశగా చూస్తున్నాం. బస్సులు రాక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నాం. అధికారులు స్పందించి బస్సులు వచ్చేలా చూడాలి.

- జనార్ధన్, చందానగర్ వాసి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ఆల్విన్‌కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లో రూ.4.50కోట్ల అభివృద్ధి పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమస్యల రహిత నియోజకవర్గంగా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. సీసీ రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతికాలనీలో పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..

శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే గాంధీని గురువారం వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో హఫీజ్‌పేట డివిజన్‌లోని శారదానగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ నూతన అసోసియేషన్ సభ్యులు, జలమండలి అధికారులు వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అట్లూరి త్రినాధ్, ఉపాధ్యక్షుడు రమేశ్, జనరల్ సెక్రటరీ రంగారావు, జాయింట్ సెక్రటరీ శ్రీదేవి, ట్రెజరర్ వీరయ్య వల్లభనేని, జలమండలి మాదాపూర్ జీఎం కృష్ణ, హఫీజ్‌పేట జీఎం శ్రీనివాస్‌రెడ్డి, కూకట్‌పల్లి జీఎం హరికృష్ణ, డీజీఎం శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో కలిసి కేకుకట్ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, పార్టీ నాయకులు

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

హైదర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో గురువారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చందానగర్: లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను చందానగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్, టీపీసీసీ కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హజరై నాయకులతో కలిసి కేకు కట్ చేశారు. అనంతరం జీహెచ్ఎంసీ కార్మికులకు పండ్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నల్లచెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న కృష్ణారావు



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● ప్రజలకు ఏ లోటు రాకుండా చూస్తా

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి తన పుట్టిన గడ్డ అని.. ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ధ్యేయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నల్లచెరువు సుందరీకరణ పనులను కార్పొరేటర్ జూపల్లి కృష్ణారావు, హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి గురువారం ఎమ్మెల్యే పరిశీలించారు. సుందరీకరణ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మురుగునీటి పైప్‌లైన్ కూడా చెరువు బఫర్‌జోన్‌లోకే వచ్చే విధంగా చూస్తామని జలమండలి అధికారులు తెలిపారు. స్థానికులకు ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు.

కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి..

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలు, ఆస్పత్రులు, ఇళ్ల క్రమబద్ధీకరణ వంటి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరికి గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతిపత్రం అందజేశారు. జీవో 58, 59కింద దరఖాస్తు చేసుకున్న ఇళ్లను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. కేపీహెచ్‌బీలో ప్రభుత్వ పాఠశాల, 100 పడకల ఆస్పత్రి కోసం స్థలం కేటాయింనప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. స్పందించిన కలెక్టర్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, సబీహాగౌసోద్దీన్, శిరీషాబాబురావు, మందాడి సత్యనారాయణ, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సంకల్ప సభను జయప్రదం చేయండి

● బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డా. మల్లారెడ్డి

● కార్యక్రమ పోస్టరు ఆవిష్కరణ

దుండిగల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సిక్ విలేజ్‌లోని ఇంటీరియల్ గార్డెన్‌లో ఈనెల 22న ఉదయం 10 గంటలకు బీజేపీ సంకల్ప సభను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి బీజేపీ నాయకులతో కలిసి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడు తూ, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఈనెల 22న వికసిత్ భారత్ సంకల్ప సభ, ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విఘ్నేశ్వర్, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్యామ్‌రావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): హుడాకాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు హుడాకాలనీ, జాకోబ్ బెకరీ, వాటర్‌ట్యాంకు, పార్కు వెనుక ప్రాంతం, ఎంఎంటీఎస్ మెట్రోస్టేషన్ రోడ్డు, ఆర్ఎస్ బ్రదర్స్ మెయిన్‌రోడ్‌లో విద్యుత్ ఉండదని డీఈ తెలిపారు. అదే విధంగా రామాలయం 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హుడాట్రేడ్ సెంటర్, ఓల్డ్‌లింగంపల్లి, సాయిబాబా టెంపుల్ వెనుక ప్రాంతంలో విద్యుత్ ఉండదని ఆయన తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో జిమ్ కోచ్ ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో జిమ్ కోచ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మూసాపేట మారుతీనగర్‌లో గురువారం జరిగింది. కూకట్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. మారుతీనగర్‌లో నివాసముంటున్న తూము నరేందర్ (40) జిమ్‌లో కోచ్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఇటీవల సరిగ్గా విధులకు హాజరు కాకపోవడం లేదు. భార్యాభర్తల మధ్య గొడవలు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన తూము నరేందర్ గురువారం మధ్యాహ్నం ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరేసుకున్నాడు. గమనించిన తండ్రి, భార్య అతడ్ని వెంటనే కిందికి దించి కూకట్‌పల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు వెల్లడించారు. మృతుడి తండ్రి తూము నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఫోన్ విక్రయిస్తానంటూ వచ్చి..

అర్ధరాత్రి యువకుడిపై కత్తితో దాడి

హైదర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ విక్రయిస్తానంటూ వచ్చిన వ్యక్తిని ఈ ఫోన్ ఎక్కడిది అని ప్రశ్నించి యువకుడిపై కత్తితో దాడి చేశాడు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా గంతనూరుకు చెందిన దారమోని నారాయణ నగరానికి వచ్చి గోకుల్ ప్లాట్స్‌లో తన సోదరి వద్ద ఉంటూ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి నిజాంపేట రోడ్ సిగ్నల్ వద్ద ఉన్న మెహఫిల్ హోటల్ వద్దకు వెళ్లాడు. నారాయణ వద్దకు ఓ వ్యక్తి వచ్చి సెల్‌ఫోన్ అమ్ముతానని చెప్పాడు. ఫోన్ ఎక్కడి నుంచి తెచ్చావ్, నీ వయస్సెంత అని నారాయణ ప్రశ్నించగా, కత్తి చూపించి అతను వెళ్లిపోయాడు. హోటల్‌లో భోజ నం తీసుకున్న నారాయణ దాన్ని తినేందుకు ఫుట్‌పాత్ వద్దకు వెళ్లాడు. వెనుక నుంచి వచ్చిన ఆ వ్యక్తి ఒక్కసారిగా కత్తితో నారాయణపై దాడి చేసి పారిపోయాడు. దాడిలో నారాయణ తల, భుజానికి గాయ్యాలయ్యాయి. తీవ్రగాయాలైన అతను గాంధీ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దాడికి పాల్పడిన వ్యక్తి జబ్బార్ అని గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం



వెంకటేశ్

జీడిమెట్ల, జూన్ 19(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి ఆచూకీ లేకుండాపోయిన ఘటన జగద్గిరిగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరి గింది. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా సక్కిరెడ్డిపల్లికు చెందిన వడ్డె వెంకటేశ్ (48), పద్మ దంపతులు ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చి కూకట్‌పల్లి ఎల్లమ్మబండలోని గణేష్‌నగర్‌లో ఉంటున్నారు. ఈనెల 4వ తేదీ ఉదయం భార్య పద్మ కూలీ పనులకు వెళ్లగా, ఆ తర్వాత వెంకటేశ్ ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. పని పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన భార్య పద్మకు భర్త ఇంట్లో కనిపించకపోవడంతో అతడికి ఫోన్ చేయగా, స్విచ్ఛాఫ్ వచ్చింది. చుట్టుపక్కల వెతికినా భర్త ఆచూకీ తెలియ రాలేదు. స్వగ్రామానికి వెళ్లి ఉంటాడనే ఉద్దేశంతో అక్కడ వారికి ఫోన్ చేసి అడగ్గా రాలేదని చెప్పారు. దీంతో తన భర్త కనిపించడం లేదంటూ వెంకటేశ్ భార్య పద్మ గురువారం జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

గాజులరామారం, జూన్ 19(ఆంధ్రజ్యోతి): అక్క దగ్గరికని బయలు దేరిన తమ్ముడు మార్గం మధ్యలో లారీ ఢీకొని మృతి చెందాడు. ఈ విషాద ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. నర్సాపూర్ తరియా తండాకు చెందిన లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో కలిసి నాలుగేళ్ల క్రితం నగరానికి వలస వచ్చాడు. చర్చి గాగిల్లాపూర్‌లో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా, ఇతని కుమారుడు సాయికుమార్ (22) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. గాజులరామారంలో ఉంటున్న తన అక్క వద్దకు సాయికుమార్ బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై చర్చి గాగిల్లాపూర్ నుంచి బయలుదేరాడు. సూరారం సాయిబాబా చౌరస్తాకు రాగానే వెనుక నుంచి అతి వేగంగా వస్తున్న లారీ సాయికుమార్‌ను బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు సూరారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ద్యాప్తు చేపడుతున్నారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన కాలనీల ప్రతినిధులు

దుండిగల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. నియోజకవర్గంలోని పలు కాలనీల ప్రజలు, సంక్షేమ సంఘాల సభ్యులు గురువారం ఆయనను శంభీపూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత విభాగం అధికారులతో మాట్లాడి త్వరలోనే కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.